నినాదం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 17 మే 2024
తెలంగాణ ప్రాంతీయం
పేజీలు : 08

## ఎన్నికల హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలి

-పెద్దపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన



వివరాలు 3లో




# బంద్ కానున్న థియేటర్లు..

### థియేటర్లకు కరోనాతో కోలుకోలేని దెబ్బ..
### ప్రస్తుతం ఐపీఎల్, ఎన్నికల సోషల్ మీడియాఎఫెక్ట్
### నేటి నుంచి పది రోజుల వరకు థియేటర్లు మూత

వివరాలు 2లో

**కోదాడ,మే 16 (నినాదం న్యూస్) : బీకరోనా దెబ్బతో సినిమా థియేటర్లో నష్టాలు చవిచూశాయి. లాక్ డౌన్ అనంతరం తెరుచుకున్న థియేటర్లో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ ముందుకెళ్తున్నాయి. ప్రస్తుతం ఐపీఎల్ ఎన్నికల సీజన్ కావడంతో థియేటర్లలో సినిమా చూసేందుకు జనం ఆసక్తి చూపించడం లేదు. ఓటిటి ప్లాట్ ఫామ్ పుణ్యమా అని సామాన్యుడు థియేటర్లకు వెళ్లకుండా తమ వద్ద ఉన్న ఆండ్రాయిడ్ ఫోన్లో సినిమాలు చూస్తున్నారు. దీంతో సినిమా థియేటర్ల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.**

రాష్ట్రంలో సినిమా థియేటర్ల పరిస్థితి అద్వాన్నంగా తయారయింది థియేటర్ కు జనం రాకపోవడంతో థియేటర్లను తాత్కాలికంగా మూసి వేయనున్నట్లు థియేటర్ యజమాన్యాలు ఒక ప్రకటనలో తెలిపాయి. కోదాడ మున్సిపాలిటీ పరిధిలో 6 సినిమా థియేటర్లు ఉండగా ప్రస్తుతం అవి జనాలు లేక వేలవేల పోతున్నాయి. ప్రతి సంవత్సరం మే నెలలో థియేటర్లన్నీ బాగానే నడిచేవని ఈ మే నెలలో మాత్రం ఎన్నికల ప్రభావంతో పాటు ఐపీఎల్ మ్యాచ్ ల ఎఫెక్ట్ తో సినిమా థియేటర్ కు వచ్చే జనమే కరువయ్యారని థియేటర్ యాజమాన్యాలు తెలిపారు. గురువారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని థియేటర్లో యాజమాన్యా లను ను నినాదం పలకరించగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా థియేటర్ల పరిస్థితి అధ్వానంగా తయారైందని ముఖ్యంగా పెద్ద సినిమాల విడుదల లేకపోవడం చిన్న సినిమాలకు ఆదరణ కరువైపోయిందని పేర్కొన్నారు.

## ప్రతి రైతు భూసార పరీక్ష తప్పనిసరి



వివరాలు 3లో

మంథని మే 16 (నినాదం న్యూస్): ముత్తారం మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానం పై గురువారం అవగాహణ కార్యక్రమం నిర్వహించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం-రామగిరిఖిల్లా మృత్తిక శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ పిల్లి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రైతు తమ నేల భూసారాన్ని తెలుసుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలని తద్వారా ఎరువుల వాడకంలో అనవసర ఖర్చులు తగ్గించి భూసారాన్ని కాపాడుకుంటూ అధిక సుస్థిర దిగుబడులు పొందవచ్చున్నారు.

### ఇంటర్మీడియట్ విద్య సంవత్సరమునకు
## దరఖాస్తుల ఆహ్వానం

**మంథని మే 16 (నినాదం న్యూస్):** ముత్తారం మండలం దరియా పూర్ మోడల్ జూనియర్ కాలే జీలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తు న్నామని గురువారం ప్రిన్సి పాల్ వి.ఎస్. వి.రాజ్యలక్ష్మి తెలిపారు.



వివరాలు 3లో

## పట్టుదలతో పనిచేస్తే విజయం సాధిస్తాం: మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 16 (నినాదం న్యూస్)** పట్టుదలతో పని చేస్తే నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టపద్రుల ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులను యువతను కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే యువత ఉద్యోగులు టిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి ని గెలిపించాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల తరహాలో వారం రోజులు టిఆర్ఎస్ శ్రేణులు ప్రజాక్షేత్రంలో కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.



# మంచిర్యాల జిల్లాలో కనిపించని బిఆర్ఎస్ నిరసన కార్యక్రమాలు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 16 (నినాదం న్యూస్):** రైతులు తాము పండించిన ధాన్యం కొనుగోలు చేయాలంటు రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల రైతులు నిరసనలకు దిగారు. ఈ నేపథ్యంలో రైతులను సర్కారుకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టాలని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపు నిచ్చారు. గురువారం అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలంటు గులాబి శ్రేణులకు ఆయన బుధవారం సాయంత్రం ఓ ప్రకటన విడుదల చేశారు. రైతుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడుతు వారికి అండగా నిలవాలని కెసిఆర్ బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ నేపథ్యంలో మంచిర్యాల జిల్లాలో బిఆర్ ఎస్ శ్రేణులు ఎక్కడ కూడా ఒక్క నిరసన కార్యక్రమాన్ని కూడా చేపట్టకపోవడం ద్వితీయ శ్రేణి నాయకులను ఆశ్చర్యానికి గురిచేసింది. నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి నాయకులు ఎవరు కూడా తమకు సమాచారం,పిలుపు ఇవ్వలేదంటు ఆయన మండలాల్లో చర్చించుకోవడం పలు విమర్శలకు తావిస్తోంది. దీంతో మంచిర్యాల జిల్లాలో బిఆర్ఎస్ ఉనికి లేనట్లేనా అని పలువులు చర్చించుకుంటున్నారు. రైతాంగానికి భరోసా కల్పించే దిశగా నిరసన కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు వడ్ల కల్లాల వద్దకు వెళ్లి రైతులకు అండగా నిలవాలని పార్టీ నాయకులకు ఆయన సూచించారు. రైతుల హక్కులను కాపాడేందుకు,వారికి అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందనీ కెసిఆర్ స్పష్టం చేశారు. అయినప్పటికీ జిల్లాలో ఎక్కడ కూడా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రైతులకు అండగా నిలబడలేని పరిస్థితులు కనబడుతున్నాయి. కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. మాటమార్చిన సర్కారుపై కెసిఆర్ పిడికిలెత్తారు. పార్లమెంటు ఎన్నికలు ముగిసిన మరుసటి రోజే వరికి క్వింటాలకు 500రూపాయల బోనస్ ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం,ముఖ్య మంత్రి ఇప్పుడు సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామంటు రైతాంగాన్ని వంచించారని,మోసం, దగాచేశా రని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో 90శాతం మంది రైతులు దొడ్డురకం వడ్లనే పండిస్తారని,ఈ విషయం తెలిసి సన్నవడ్లకే బోనస్ ఇస్తామని ఎలా ప్రకటిస్తారని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. కానీ జిల్లాలో ఏ ఒక్క బిఆర్ఎస్ నాయకుడు కూడా రైతులకు అండగా నిలబడకపోవడం చర్చనీయాంశమైంది. గత అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన అనంతరం పార్లమెంటు ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీ మొదటి,ద్వితీయ శ్రేణి నాయకులు కాంగ్రెస్ లో చేరడమే ఇఃదుకు కారణమని జిల్లా వ్యాప్తంగా చర్చలు నడుస్తున్నాయి. ఏదేమైనప్పటికీ జిల్లాలో గత పది సంవత్సరాలుగా పాలన సాగించిన మాజీ ఎమ్మెల్యేలు సైతం ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. అంటే రైతులు పడుతున్న కష్టాలు వీరికి పట్టవా అని జిల్లాలోని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో జిల్లాలో బిఆర్ఎస్ భవితవ్యం ప్రశ్నార్థకంగానే మారిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా డాక్టరేట్ పొందిన వెంకటరత్నం



**పాలెరు మె 16(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలంలోని చెన్నారం గ్రామానికి చెందిన పేదింటి కుసుమానికి ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బట్టపోతుల ఫ్రాన్సిస్, రామలక్ష్మి దంపతులు అత్యంత పేదరికానికి చెందినవారు. కూలి నాలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారి కుమారుడు వెంకటరత్నం చిన్ననాటి నుండే చదువు పట్ల శ్రద్ధతో విద్యలో రాణిస్తున్నాడు. అతని ప్రాథ:మిక విద్యాభ్యాసం చెన్నారం గ్రామంలో పూర్తిచేసుకుని హైస్కూల్ విద్యను పక్కనే గల రాజేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ విద్యను నెలకొండపల్లి మండల కేంద్రంలోని గౌతమి జూనియర్ కళాశాలలో పూర్తిచేసి డిగ్రిని(బీసీఏ) కోదాడలోని ఎమ్మార్ఆర్ కాలేజీలో పూర్తి చేశాడు. అనంతరం ఖమ్మంలోని కవిత మెమోరియల్ పీజీ కళాశాలలో ఎంసీఏ విభాగంలో పీజీ పూర్తి చేశాడు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో అగ్రికల్చరల్ డేటా నుండి తెగుళ్లను వర్గీకరించడానికి డీప్ లెర్నింగ్ టెక్నిక్స్ అంశంపై పీహెచ్డీ పూర్తి చేశాడు. హైదరాబాద్ సిబిఐటి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో అర్హత సాధించారు. హైదరాబాద్ అల్వాల్ లోని లయోలా అకాడమీ కళాశాలలో డిగ్రీ, పీజీ పూర్తి చేసినట్లు తెలిపారు. తద్వారా ఉస్మానియా యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా అర్హత సాధించడం ద్వారా డాక్టరేట్ ప్రధానం చేసినట్లు వెంకటరత్నం తెలిపారు. తన పీహెచ్డీని కుటుంబ సభ్యులు, ప్రొఫెసర్లు, స్నేహితులకు అంకితం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వెంకటరత్నం డాక్టరేట్ అవార్డు పొందడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

### అధికారులకు గొల్లపల్లి రైతుల

## ఆవేదన పట్టదా?

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 16 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నెల మండలం గొల్లపల్లి గ్రామం లోని రైతుల ఆవేదన ఎవరు పట్టించుకోవ డంలేదని ఆ గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో అక్కడి రైతులు సుమారు 200ఎకరాల్లో వరి ధాన్యం పండిస్తారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల ఆ గ్రామంలో కనీసం కొనుగోలు కేంద్రం కూడా లేకపోవడం దారుణమని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత జిల్లా అధికారులకు ఎన్నిసార్లు తాము మొరపెట్టుకున్నా పట్టించుకున్న నాథుడే లేడని ఆ గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా తమ సమస్యలు తీర్చాలని మొరపెట్టుకుంటున్నా గొల్లపల్లి రైతుల ఆవేదన వర్ణణాతీతంగా మారింది. వారి సమస్యలను పట్టించుకునే అధికారులు,నాయకులు లేకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఈ గ్రామంలోని సుమారు 60మంది రైతులు దాదాపు 200ఎకరాల్లో యాసంగి పంట పండించారు. గతంలో ఇక్కడ ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఉండేదని,సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇక్కడి కొనుగోలు కేంద్రం ఎత్తివేశారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత జిల్లా కలెక్టర్,అధికారులు తమ సమస్యలను తీర్చాలని గ్రామ రైతులు కోరుతున్నారు.

## బంద్ కానున్న థియేటర్లు

**కోదాడ,మే 16(నినాదం న్యూస్ :** కరోనా దెబ్బతో సినిమా థియేటర్లో నష్టాలు చవిచూశాయి. లాక్ డౌన్ అనంతరం తెరుచుకున్న థియేటర్లో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ ముందుకెళుతున్నాయి. ప్రస్తుతం ఐపీఎల్ ఎన్నికల సీజన్ కావడంతో థియేటర్లలో సినిమా చూసేందుకు జనం ఆసక్తి చూపించడం లేదు. ఓటిటి ప్లాట్ ఫామ్ పుణ్యమా అని సామాన్యుడు థియేటర్లకు వెళ్లకుండా తమ వద్ద ఉన్న ఆండ్రాయిడ్ ఫోన్లో సినిమాలు చూస్తున్నారు. దీంతో సినిమా థియేటర్ల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. రాష్ట్రంలో సినిమా థియేటర్ల పరిస్థితి అద్వాన్నంగా తయారయింది థియేటర్ కు జనం రాకపోవడంతో థియేటర్లను తాత్కాలికంగా మూసి వేయనున్నట్లు థియేటర్ యజమాన్యాలు ఒక ప్రకటనలో తెలిపాయి. కోదాడ మున్సిపాలిటీ పరిధిలో 6 సినిమా థియేటర్లు ఉండగా ప్రస్తుతం అవి జనాలు లేక వేలవేల పోతున్నాయి. ప్రతి సంవత్సరం మే నెలలో థియేటర్లన్నీ బాగానే నడిచేవని ఈ మే నెలలో మాత్రం ఎన్నికల ప్రభావంతో పాటు ఐపీఎల్ మ్యాచ్ ల ఎఫెక్ట్ తో సినిమా థియేటర్ కు వచ్చే జనమే కరువయ్యారని థియేటర్ యాజమాన్యాలు తెలిపారు. గురువారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని థియేటర్లో యాజమాన్యాలను ను నినాదం పలకరించగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా థియేటర్ల పరిస్థితి అధ్వానంగా తయారైందని ముఖ్యంగా పెద్ద సినిమాల విడుదల లేకపోవడం చిన్న సినిమాలకు ఆదరణ కరువైపోయిందని పేర్కొన్నారు. రోజు నాలుగు షోలు నిర్వహణ చేయాల్సి ఉండగా ఒక్కొక్క షోకు కనీసం పదిమంది కూడా రావడం లేదని కనీసం థియేటర్ నిర్వహణ ఖర్చు కూడా రాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా పది రోజులపాటు సినిమా థియేటర్లు మూసివేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం వచ్చిందని శుక్రవారం నుండి సినిమా థియేటర్లన్ని కూడా బందు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా కొత్త సినిమా రిలీజ్ కాగానే ఓటిటి లోకి సినిమా రావడం దానికి తోడు పైరసీ బెడద ఎక్కువగా ఉండడం ప్రజలు థియేటర్ కు వచ్చి సినిమా చూడటం ఇంటి వద్ద సినిమాలు చూడడానికి ఇష్టపడుతున్నారని వారు అన్నారు. ఏదైనా పెద్ద హీరో సినిమా రిలీజ్ అయితేనే థియేటర్లు కళకళలాడుతున్నాయని చిన్న సినిమాలు వస్తే రెండు రోజులు మాత్రమే ఆడుతున్నాయని దానితో యజమాన్యానికి భారీ నష్టం వస్తుందని అన్నారు.

### ఆశాలకు రెమ్యూనరేషన్

## వేతనాలు చెల్లించాలి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 16 (నినాదం న్యూస్):** గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఆశా వర్కర్లకు ప్రభుత్వం చెల్లించే రెమ్యునరేషన్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు ఆశా వర్కర్ ల యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్,డి ఎం హెచ్ ఓ లకు గురువారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సమ్మక్క మాట్లాడుతు ఈ నెల13న లోక్ సభ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఆశా వర్కర్ లకు ప్రభుత్వం చెల్లించే రెమ్యూనరేషన్ వేతనాలు అధికారులు ఇంకా చెల్లించలేదని ఆరోపించారు. అధికారులు కొంతమంది ఆశా లకు మాత్రమే రెమినేషన్ వేతనాలు చెల్లించాలని,అదేవిదంగా గత అసెంబ్లీ ఎన్నికల్లోను ఆశాలు అందరు పోలింగ్ బూత్ లలో పూర్తిస్థాయిలో విధులు నిర్వహించారని,నెలలు గడుస్తున్నప్పటికి సంబందిత అధికారులు మాత్రం రెమినేషన్ వేతనాలు చెల్లించలేదని ఆమే ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతు చాలిచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న ఆశాలకు ప్రభుత్వం చెల్లించే రెమ్యూనరేషన్ వేతనాలు ఇంకా చెల్లించకపోవడం శోచనీయమని ఆయన అన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి గత అసెంబ్లీ,లోక్ సభ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఆశాలందరికి వేతనాలు ఇచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమల,పద్మ,బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

### బేరువాడలో ఘనంగా

## హనుమాన్ శోభాయాత్ర



**కేసముద్రం మే 16 (నినాదం న్యూస్):** గురువారం మండలంలోని బేరువాడ గ్రామంలో హనుమాన్ మాలధారులు ఘనంగా శోభాయాత్రను నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ భక్త అభయ ఆంజనేయ దేవాలయ అర్చకులు శ్రావణ్ శర్మ, గురుస్వాములు సంతోష్, సుధాకర్, ధరావత్ భీమా నాయక్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రలో మండలంలోని అన్ని గ్రామాల హనుమాన్ మాల ధరించిన స్వాములు పాల్గొన్నారు. గ్రామంలో మంచి జరగి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో శోభాయాత్రను నిర్వహించినట్లు స్వాములు తెలిపారు. ఈనెల 18న సాయంత్రం 3 గంటల నుండి కోమటిపల్లి గ్రామంలో శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శోభాయాత్రలో గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొనాలని కోరారు. ఈ శోభాయాత్రలో స్వాములు భజనలు, కీర్తనలు చేస్తూ నృత్యాలతో సంతోషంగా శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ శోభాయాత్రలో హనుమాన్ మాలధారులు అల్లం సురేష్, ఈసం విజయ్, చిట్టిమల్ల యాకయ్య, రాయబారపు శ్రీను, గుగులోత్ లింగన్న, బండి అనిల్, మామిడాల కృష్ణ, దరావత్ సందీప్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలి

## -పెద్దపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన




పెద్దపల్లి ప్రతినిధి, మే 16 (నినాదం న్యూస్): ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా మనో హర్‌రెడ్డి మాట్లాడుతూ ధాన్యానికి మద్దతు ధర కంటే అదనంగా రూ.500 లు బోనస్ ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ఇప్పటికీ అమలు చేయడం లేదని అన్నారు. ఎన్నికలప్పుడు హామీ ఇవ్వడం తర్వాత మాట మార్చడం కాంగ్రెస్ కు అలవాటేనన్నారు. అన్ని రకాల వడ్లకు మద్దతు ధరతో పాటు 500 ల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రైతాంగాన్ని మరోసారి వంచించి మోసం చేశారని ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాలను ప్రక్కన పెట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ. 2500 లు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు పొన్నమనేని బాలాజీ రావు, నూనేటి సంపత్, తానిపర్తి స్రవంతి – మోహన్ రావు, మహిళా నాయకురాలు దాసరి ఉషా, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, బైరెడ్డి రాంరెడ్డి, మార్కు లక్ష్మణ్ ,జిల్లా కో ఆర్డినేటర్ కొయ్యడ సతీష్,పట్టణ అధ్యక్షుడు ఉప్పురాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు భూసార పరీక్ష తప్పనిసరి



మంథని మే 16 (నినాదం న్యూస్): ముత్తారం మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానం పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం- రామగిరిఖిల్లా మృత్తిక శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ పిల్లి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రైతు తమ నేల భూసారాన్ని తెలుసుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలని తద్వారా ఎరువుల వాడకంలో అనవసర ఖర్చులు తగ్గించి భూసారాన్ని కాపాడుకుంటూ అధిక సుస్థిర దిగుబడులు పొందవచ్చన్నారు. భూసార పరీక్షలు చేయడం ద్వారా పోషకాల పరిమాణం కాకుండా భూమిలోని చౌడు, సున్నం శాతాన్ని గుర్తించవచ్చని, రైతులు తమ పొలంలోని మట్టిని సేకరించి కృషి విజ్ఞాన కేంద్రం- రామగిరిఖిల్లా కి పంపించినట్లు అయితే రైతులకు భూసార పరీక్ష చేసి భు ఆరోగ్య పత్రాలు అందజేస్తామని తెలిపారు. మట్టి నమూనాలు సేకరించే విధానానికి 8001804016 నెంబర్ కి కాల్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు. సీతంపేట గ్రామంలో అధిక శాతం రైతులు మిరప పంట, పత్తి, వరి పంట వేయటం జరుగుతుందన్నారు. ఈ పంటల్లో అధిక రసాయన ఎరువులు వాడటం సర్వసాధారణం కావున రైతులు భూసార పరీక్షలు చేయించుకొని భూసారాన్ని బట్టి ఆయా పంటలకు ఎరువుల యాజమాన్యం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల ద్వారా తెలుసుకొని సుస్థిర వ్యవసాయం తో అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. వి.కే సిబ్బంది రుద్రా వినాయక్ (ల్యాబ్ టెక్నీషన్) గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆశాలకు రెమ్యూనరేషన్ వేతనాలు చెల్లించాలి




మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 16 (నినాదం న్యూస్): గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఆశా వర్కర్లకు ప్రభుత్వం చెల్లించే రెమ్యూనరేషన్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు ఆశా వర్కర్ ల యూనియన్ నాయకులు డిమాం డ్ చేశారు.ఆశా వర్కర్స్ యూని యన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్,డి ఎం హెచ్ ఓ లకు గురువారం వినతిపత్రాలు అందజే శారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్ ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సమ్మక్క మాట్లాడుతూ ఈ నెల13న లోక్ సభ ఎన్నికల్లో విధులు నిర్వ హించిన ఆశా వర్కర్లకు ప్రభుత్వం చెల్లించే రెమ్యూ నరేషన్ వేతనాలు అధికారులు ఇంకా చెల్లించలేదని ఆరోపించారు. అధికారులు కొంతమంది ఆశా లకు మాత్రమే రెమినేషన్ వేతనాలు చెల్లించాలని, అదేవిదంగా గత అసెంబ్లీ ఎన్నిక ల్లోను ఆశాలు అందరు పోలింగ్ బూత్ లలో పూర్తిస్థాయిలో విధులు నిర్వహిం చారని,నెలలు గడుస్తున్నప్ప టికి సంబందిత అధికారులు మాత్రం రెమినేషన్ వేతనాలు చెల్లించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతు చాలిచాలని వేతనా లతో ఇబ్బందులు పడుతున్న ఆశాలకు ప్రభుత్వం చెల్లించే రెమ్యూనరేషన్ వేతనాలు ఇంకా చెల్లించకపోవడం శోచనీయమని ఆయన అన్నారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి గత అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఆశాలందరికి వేతనాలు ఇచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమల,పద్మ,బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు బర్రె మృతి



సుల్తానాబాద్, మే 16(నినాదం న్యూస్): సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో గురువారం వీరగొని శ్రీనివాస్ గౌడ్ కు చెందిన బర్రె పిడుగుపాటుకు మృతి చెందింది. కాట్నపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివ రాల ప్రకారం గురువారం కురిసిన భారీ వర్షానికి సుమా రు లక్ష రూపాయలు విలువ చేసే బర్రె పిడుగుపాటుకు మృతి చెందిందని అన్నారు. బర్రె పాల వ్యాపారం పైనే జీవనం సాగించే త మ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాల ని కోరారు.

### ఇంటర్మీడియట్ విద్య సంవత్సరమునకు

## దరఖాస్తుల ఆహ్వానం



మంథని మే 16 (నినాదం న్యూస్): ముత్తారం మండలం దరియా పూర్ మోడల్ జూనియర్ కాలే జీలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తు న్నామని గురువారం ప్రిన్సి పాల్ వి.ఎస్. వి.రాజ్యలక్ష్మి తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థు లు ఇంగ్లీష్ మీడియంలో ఇంటర్మీడియట్లో ప్రవేశానికి మే 9 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపీసీ, బైపిసి, సిఇసి, ఎంఈసి గ్రూపులలో 40 చొప్పున సీట్లు ఉన్నాయని మొత్తం 160 సీట్లు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. పదవ తరగతిలో పొందిన జిపిఏ మార్కుల ఆధారంగా కోరుకున్న కోర్సులలో ప్రవేశం లభిస్తుందని ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ మెమో ఆధార్ కార్డు రెండు పాస్పోర్ట్ ఫోటోలతో మోడల్ కాలేజీలో ఆన్లైన్ అప్లికేషన్ ఫారం తో సమర్పించాలని ప్రిన్సిపల్ సూచించారు.

## ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 16 (నినాదం న్యూస్): మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అబ్రహం నగర్ ఏరియాకు చెందిన కలవేణ సంపత్ అనే వ్యక్తి మేకలు అమ్ముతు జీవనం కొనసాగిస్తున్నాడు.కాగా కొద్దిరోజుల క్రితం ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందాడు.సంపత్ కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న వెంటనే పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య మానవత్వంతో స్పందించి 5వేల రూపాయలు గురువారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రమేష్,పందిన రమేష్,గండి కుమార్,మహిళా నాయకురాలు పుష్ప తదితరులు పాల్గొన్నారు.